


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 10 జూన్ 2025 పేజీలు 05


### ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో

# పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ( మిగితా...2లో )

## 77 కిలోల గంజాయి దహనం

**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో వివిధ దఫాలలో అక్రమంగా తరలిస్తూ, విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడిన క్రమంలో స్వాధీనం చేసుకున్న 77 కిలోల గంజాయిని సోమవారం గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయినీ దహనం చేశారు.అదిలాబాద్ జిల్లాలో నమోదైన 14 కేసుల్లో పట్టుబడ్డ 77 కిలోల 781 గ్రాముల గంజాయి ఉండగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి వద్ద గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ సెంటర్ వద్ద గంజాయి దహనం చేసినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.ఇందులో కమిటీ సభ్యులు డిసిఆర్బి డి ఎస్పి సిహెచ్ నాగేందర్, డిసిఆర్బి ఎస్ఐ హకీమ్ తదితరులు ఉన్నారు.

### పోలింగ్ కేంద్రాల

# రేషనలైజేషన్

## ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

2 లో




## ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కృషి


**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి



ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, విద్య శాఖ కమిషనర్ యోగితా రాణి, పంచాయితీ రాజ్ కమిషనర్ లోకేష్, సెర్ప్ సి. ఈ. ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పథకం ద్వారా చేపట్టే కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, మహిళా శక్తి భవనాల నిర్మాణాలకు స్థలాలను ఎంపిక చేసి పనులు ప్రారంభించి నవంబర్ 30వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో జరిగే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠశాలల పునః ప్రారంభం ఈ నెల 12వ నాటికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణకు స్థలాలు ఎంపిక చేసి ఆయిల్ కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలని తెలిపారు. పాఠశాలల పున: ప్రారంభంలోపే విద్యార్థులకు




పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు సరఫరా చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి వారికి పోషక ఆహారం అందించాలని, గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్లతో పాఠశాలల పున ప్రారంభం, అదే రోజు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ, బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 45 వేల 293 యూనిఫామ్ లకు గాను 36 వేల యూనిఫామ్ లను సిద్ధం చేయడం జరిగిందని, మిగతా 9 వేల యూనిఫామ్ లను 3 రోజులలో పూర్తిచేసి పాఠశాలల పునః ప్రారంభం రోజున విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో మహిళా శక్తి భవనం కొరకు స్థలాన్ని ఎంపిక చేసి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాలలో స్థలాన్ని ఎంపిక చేసి భారత్ పెట్రోలియం కంపెనీతో త్వరలో ఒప్పందం పూర్తి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, విద్యాశాఖ అధికారులు, డి.పి.ఎం.లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతతో కూడుకున్నది

**-పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతతో కూడుకున్న విషయమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల




ద్వారా సోలార్ ప్లాంట్లు, ప్రభుత్వ పెట్రోలు బంకులు ఏర్పాటు చేయాలనీ, అక్టోబర్ 2 నాటికి ప్రారంభించేందుకు అవసరమైన స్థలాలను కలెక్టర్లు వెంటనే గుర్తించాలన్నారు. ( మిగితా...2లో )

## నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పకడ్బందీగా చేపట్టాలి


**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.నూతన బూత్ స్థాయి అధికారులకి శిక్షణ అందించాలని,బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు / ఒప్పంద ఉపాధ్యాయులు / అంగన్వాడి టీచర్లు / ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను ఎంపిక చేయాలని తెలిపారు. ఒక పోలింగ్




కేంద్రంలో 1200 ఓటర్లు మాత్రమే ఉండాలని, ఎక్కువగా ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఈనెల 25వ తేదీ నుండి గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించాలని, వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, 25వ తేదీ వరకు గుర్తింపు కార్డులు అందించాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారుల నియామకంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 10 జూన్ 2025

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...





కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కె కె ఓపెన్ కాస్ట్ లో పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ మా తాతగారి పేరిట గల భూమిని వారసుడైన మా నాన్న పేరిట కాకుండా ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాపు తాను దివ్యాంగుడిని అని, తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నమునూరు గ్రామానికి చెందిన సల్లూరి దుర్గయ్య తాను కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపుల పూర్ గ్రామానికి చెందిన నర్నేని అస్మిత తన తండ్రి పేరిట నస్పూర్ మండలం సీతారాంపల్లి శివారులో ఉన్న భూమి ఆయన మరణించినందున తనకు వారసత్వంగా వచ్చిందని, ఇట్టి భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతతో కూడుకున్నది

-పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క




మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల పనులను నవంబర్ లోపు పూర్తిచేయాలని ఆమె సూచించారు. అలాగే, అంగన్వాడీలు జూన్ 11న పునఃప్రారంభం కావడంతో చిన్నారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని, 'అమ్మమాట – అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కోరారు. కొత్తగా అంగన్వాడీలు నిర్మించేందుకు స్థలాల ఎంపిక చేయాలన్నారు. బడిబాట కార్యక్రమంపై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. పాఠశాలల ప్రారంభ రోజునే యూనిఫాం పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే 90 శాతం యూనిఫాంల స్టిచింగ్ పూర్తయ్యిందని తెలిపారు.

కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం అమలుతో జిల్లాలో ఇప్పటివరకు 1,460 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే రోజునే 48,874 మంది



విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ చేయాలని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణానికి సంబంధించిన పనులు అనంతపేట సమీపంలో వేగంగా సాగుతున్నాయని, ఇటీవలే రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అలాగే, జిల్లా పరిధిలో పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేసేందుకు సంబంధిత కార్యాచరణ మొదలుపెట్టినట్టు తెలిపారు. ఎస్టీ మహిళలు, మారుమూల ప్రాంత మహిళలు స్వయం సహాయక బృందాల్లో తక్కువగా ఉన్న నేపథ్యంలో కొత్త సభ్యుల చేర్పు కోసం గ్రామ పంచాయతీ స్థాయిలో సమీక్ష జరుపుతున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, డిఇఓ పి. రామారావు, డిఆర్డివో విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన- తాసిల్దార్ కవిత

**వాంకిడి జూన్ 9,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ బడుల్లో అన్నీ సౌకర్యాలతో కూడిన ఉత్తమ బోధన లభిస్తుందని తహశీల్దార్ డి. కవిత. ఎంఈవో శివచరణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఇందాని గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రధాన కూడలి వద్ద గ్రామస్తులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియం బోధన ఉంటుందని, భోజనం, పాఠ్య పుస్తకాలు. రెండు జతల యూనిఫారమ్ బట్టలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. న్నత చదువులతో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన కల్పించడం జరుగుతుందని అన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్, మహేష్, శ్రీనివాస్, ప్రేమ్ సింగ్, పద్మ, శ్రావణి. స్వేత. వినోద్, జలీల్, సీఆర్పీ దుర్గం సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి..జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేసి, పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి అదనపు ఎలక్ట్రాన్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్




ద్వారా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఓటరు జాబితా సవరణ, బూత్ స్థాయి అధికారుల నియామకం, గుర్తింపు కార్డుల జారి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. 1వేయి 200 ఓటరు దాటిన పోలింగ్ కేంద్రాలలో సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కొరకు అవసరమైన భవనం, ప్రదేశం, బూత్ స్థాయి అధికారుల నియామక ప్రక్రియను ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే ఓటరు జాబితా సవరణ కొరకు చేపట్టవలసిన ప్రక్రియ పూర్తి చేయాలని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ పూర్తి చేయాలని తెలిపారు.


జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజోత్సవ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 1200 మంది ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 30 వరకు ఉన్నాయని, రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 2 నియోజకవర్గాలలో 678 బూత్ స్థాయి అధికారులు పనిచేస్తున్నారని, 68 మంది బూత్ స్థాయి అధికారుల సూపర్వైజర్లు పని చేస్తున్నారని తెలిపారు. మిగతా అధికారుల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. వచ్చే ఓటరు జాబితా సవరణ కొరకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేసిన వ్యక్తి పోతిపల్లి ప్రశాంత్

- నిందితుడి బాధితులు ఫిర్యాదు చేయాలన్న టౌన్ సిఐ

**ఆదిలాబాద్ ప్రతినిధి జూన్ 9 ,సూర్య మేజర్ న్యూస్:**

కొందరు నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ లక్షల్లో డబ్బులు వసూలు చేసి బాధితులను ఇబ్బంది పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు 1టౌన్ సిఐ సునీల్ కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన సోమవారం కేసు వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ డిఆర్డిఓ లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ జైనథ్ కు చెందిన నిందితుడు లిపోతిపల్లి ప్రశాంత్ శ్రీరామ్ కాలనీ ఆదిలాబాద్‌లో నివాసం ఉంటున్నాడని పేర్కొన్నారు.




బాధితుడు గపులిమామిడి కృష్ణచారి వద్ద రెండు లక్షలు రూపాయలు బేరానికి కుదుర్చుకొని లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేశాడనే ఫిర్యాదుతో, ఫిబ్రవరిలో నిందితునిపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి కోర్టు లో షీటు దాఖలు చేసినట్టు సీఐ తెలిపారు. ఈ సంఘటనలో నిందితుడి వద్ద మోసపోయిన ప్రజలు ఇంకా ఎవరైనా ఉన్న యెడల ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కానీ, జిల్లా పోలీసు యంత్రంగాన్ని గాని సంప్రదించాలని కోరారు. ఇతనిపై క్రైమ్ నెంబర్ 58/25 తో అండర్ సెక్షన్ 318 (4) బి ఎన్ ఎస్ తో కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణ పూర్తయి చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. బాదితులు జిల్లా పోలీసు యంత్రాంగంను నిర్భయంగా సంప్రదించవచ్చని, ప్రజలకు ఎల్లవేళలా పోలీసులు అందుబాటులో ఉంటూ, సహాయ సహకారాలు అందిస్తూ తగు సమస్యల పరిష్కారాలు అందిస్తుందని అన్నారు.

# మా గోడు విని మాకు గూడు, నీడ కల్పించరా?



**కాగజ్నగర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలోని చింతగూడ కోయవాగుకు చెందిన పెరుగు పుష్ప భర్త, పెరుగు గణేష్ పేరుమీద ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకున్నామని, ఎంతో వెనుకబడిన కుటుంబానికి చెందిన మేము ప్రస్తుతానికి మా జీవితాలు కేవలం చెత్తలతో కప్పిన పూరి గుడిసెలో జీవితాన్ని కొనసాగిస్తున్నామనీ. వర్షాలు పడితే లోపలికి నీరు పారుతుంది. గట్టిగా గాలి వేస్తే గుడిసె లేచిపోతుంది, కనీసంగా జీవించడానికి సరిపడా స్థిరమైన ఆవాసం లేదు. ఇలాంటి స్థితిలో ఉన్న మాకు ఆదరణగా,చీకట్లో చిరుదీపంలా, తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించింది. మాకు ఒక చిన్న ఆశ కలిగింది. ఆ పథకం కింద మొదటగా కమిటీ ద్వారా ఎంపికైన 43 మందిలో పెరుగు పుష్ప పేరు స్పష్టంగా ఉండగా, మళ్లీ రెండవ దశలో ఎంపిక చేసిన 25 మందిలో ఆమె పేరును తొలగించడం తట్టుకోలేని వేదనగా మారింది. ఇది అన్యాయమని, వాస్తవ పరిస్థితుల ప్రకారం మా కుటుంబం పూర్తిగా అర్హత కలిగి ఉన్నదని మనఃపూర్వకంగా, వినతిపూర్వకంగా తెలియజేస్తున్నాము అని. పేదరికంలో మేము చేస్తున్న పోరాటాన్ని గమనించి, మాకుఒక ఇల్లు మంజూరు చేస్తే, మా కుటుంబం అందులో ఎండకు ఎండకుండా వానకు తడవకుండా సంతోషంగా జీవిస్తామని ఆశిస్తున్నామనీ. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి మా దీన స్థితిని గుర్తించి మమ్మల్ని ఆదుకోవాలని ఆ నిరుపేద దంపతులు ఆవేదనతో ప్రాధేయ పడుతున్నారు.

# ఎస్‌పిఎం (జెకే) పేపర్ మిల్లు కార్మికుల హక్కులను కాపాడాలని - బిజెపి వినతి

**కాగజ్నగర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:** సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యానికి కార్మికుల సమస్యలపై డిమాండ్లతో కూడిన మెమోరండం సోమవారం రోజు అందించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కొంగ సత్యనారాయణ,



కార్మికులకు వేతనం చట్ట పరిధిలో పేమెంట్ స్లిప్ తయారు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు మాసాల క్రితం దాదాపుగా 340 మంది శాశ్వత కార్మికులకు సంబంధించిన ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ అర్ధాంతరంగా నిలిపివేత గురించి ఈ రోజు ఉదయం ఎస్‌పిఎం యజమాన్యాన్ని కలిసిన ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కొంగ సత్యనారాయణ కార్యనిర్వహక అధ్యక్షులు గోలెం వెంకటేశం. సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం శాశ్వత కార్మికులుగా ఎస్పిఎం కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించిన ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఈఎస్ఐ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకముందే అతి ఉత్సాహంతో కంట్రిబ్యూషన్ నిలిపివేయడంతో కార్మికులు ఆర్థికంగా సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి, ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ ద్వారా వారికి కంపెనీలో ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురైతే కార్పొరేట్ స్థాయిలో ఐదు లక్షల వరకు వైద్య సదుపాయం అందిపుచ్చుకునే హక్కును కోల్పోతూ హైదరాబాద్ సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ మెడికల్ కాలేజీలో 40% మెడికల్ సీట్లను కార్మికుల పిల్లలు కోల్పోవాల్సిన అటువంటి పరిస్థితి అంతేకాకుండా ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ యధావిధిగా ఉంటే కుటుంబ సభ్యుల్లోని ఎవరికైనా అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు పూర్తిస్థాయి ట్రీట్మెంట్ బ్యాండేజ్ లు సహాయక పరికరాలు అడ్మిట్ చేసుకుని ట్రీట్మెంట్ ఇచ్చే వెసులుబాటును కార్మిక కుటుంబాలు కూడా కోల్పోతున్నాయి కాబట్టి ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ యాజమాన్యం వెనక్కి తీసుకొని చట్టపరిధిలో కార్మికులకు అందాల్సిన హక్కులను ఇప్పించేదిశగా ఆలోచించాలని డిమాండ్లతో కూడిన మెమొరండం అందించడం జరిగింది. యజమాన్యంతో కార్యక్రమంలో పాల్గొన్న పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ ప్రొటెక్షన్ యూనియన్ రిజిస్ట్రేషన్ 2381 ప్రధాన కార్యదర్శి వల్లాల సుభాష్ ,తెలంగాణ సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ 2735 కార్యనిర్వాహక అధ్యక్షులు గోలేం వెంకటేశం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గోగర్ల రాములు, ఉపాధ్యక్షులు చిట్టవేణి రాజేష్ యాదవ్, గొగర్ల శ్యామ్ రావు, కల్లూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిరిసింగుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, జాడి అశోక్, కోశాధికారి బండి శ్రీనివాస్, ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# రుమావోయిస్టు అగ్రనేత ఆడెల్లు అంతక్రియలు



**నేరడిగొండ, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:** మావోయిస్టు అగ్రనేత ఆడెల్లు అలియాస్ భాస్కర్ బోథ్ మండలం తాను పుట్టి పెరిగిన గ్రామం పొచ్చరలో అంతక్రియలు నిర్వహించారు ఈనెల 6న ఛత్తీస్ గడ్ రాష్ట్రం బీజాపూర్ ఎన్ కౌంటర్ లో అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందారు. ఆడేల్లు మృతదేహాని కొరకు కుటుంబ సభ్యులు బీజాపూర్ వెళ్ళగా, అక్కడి ప్రభుత్వం శివ పంచాంగం నిర్వహించి ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు కళాకారులు మానవ హక్కుల నాయకులు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ నాయకులు అడెల్లు మృతదేహాన్ని కడసారి చూపు కొరకు పొచ్చెర చేరుకున్నారు అడెల్లు మరణ వార్త విన్న చుట్టుపక్కల గ్రామాల వారు రాష్ట్రం నలుమూలల నుండి అవశేష జనాల మధ్య జోహార్ లాల్ సలాం భాస్కర్ అంటూ అంతిమయాత్ర సాగింది. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సభ్యులకు 10 ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన వంతు సాయం కుటుంబ సభ్యులకు చేస్తానని హామీ ఇచ్చారు. ఆపరేషన్ కగారు పేరుతో అమాయకులను ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పులు విరమించి చర్చలు జరపాలని అన్నారు. అడెల్లు పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పొచ్చెర గ్రామం నిశ్శబ్దం అందరి కళ్ళలో కన్నీళ్లు అడెల్లు వలియాస్ (భాస్కర్ ) దహన సంస్కారాలు నిర్వహించారు. పుచ్చల



గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## గ్రామ సమస్యల
# పరిష్కారానికి కృషి
### - ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**భైంసా రూరల్,మే 09,సూర్య మేజర్ న్యూస్:** ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ను బైంసా మండలం హంపోలి (కే) గ్రామ రైతులు వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది. అలాగే హంపోలి (కే) గ్రామం నుండి వట్టోలి గ్రామ శివారుకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధింత అధికారులతో ఫోన్లో మాట్లాడి రేపటి నుంచి పనులు ప్రారంభించాలని అధికారులను కోరారు. అనంతరం గ్రామస్తులు సంతోషం వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా మండల బిజెపి సీనియర్ నాయకులు అశోక్ బండారి, గ్రామ ప్రజలు లక్ష్మణ్, దత్తు పటేల్, బాబు, నగేష్, దర్శన్, భీముడు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రీరాంపూర్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**శ్రీరాంపూర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల నగరపాలిక జోనల్(శ్రీరాంపూర్) కమిటీ అధ్యక్షుడిగా సత్రం రమేష్ ఎన్నికయ్యారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నగునూరు వెంకటేశ్వర్





గౌడ్ ఈ కమిటీని ప్రకటించారు. మూడు మండలాలతో కార్పొరేషన్ ఏర్పడగా భాజపా నాలుగు జోన్లు విభజించి కమిటీలను ప్రకటిస్తుండగా శ్రీరాంపూర్ జోన్ ప్రధాన కార్యదర్శులుగా పోన్నవేని సదయ్య, బద్రి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా, కట్కూరి తిరుపతి, కట్కూరి సతీష్, రాచకొండ సత్యనారాయణ, పుల్కా జయమ్మ,, కార్యదర్శులుగా డి. సుప్రజ, మాకోటి మల్లేష్, కర్ల ప్రదీప్, కొంతం మహేందర్, కోశాధికారిగా రాజేందర్ తో పాటు మరో 35మంది సభ్యులుగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గమ్మ అశోక్, పట్టి కృష్ణ, ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు, పెద్దపల్లి పురుషోత్తం, జీవి ఆనంద్ కృష్ణ, మిట్టపల్లి మొగిలి, జిల్లా నాయకులు ఈర్ల సదానందం, సామ్రాజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి అరుణాచలం రామేశ్వరానికి యాత్ర బస్సు సౌకర్యం

**నిర్మల్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:** నిర్మల్ నుండి రామేశ్వరానికి సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే.పండరి తెలిపారు. నిర్మల్ నుండి అరుణాచలం, పలని, మధురై,పాతల శెంబు,రామేశ్వరం ధనుష్కోడి యాత్రలకు బస్సు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. రామేశ్వరమ్ వరకు బస్సు వెళ్లి తిరిగి అరుణాచలం గిరి ప్రదక్షిణ, దర్శనం చేయించుని నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. ప్రయాణపు తేదీ, ఛార్జి వివరాలకు క్రింది నంబర్లను సంప్రదించాలని తెలిపారు 9959226003, 8328021517, 7382842582. అలాగే 36 మంది ప్రయాణికులు ఉంటే ఎక్కడికైనా బస్సు సౌకర్యం కల్పిస్తామని డిపోమేనేజర్ తెలిపారు.






## సిపిఐ నస్పూర్ మండల మహాసభను విజయవంతం చేయాలని

**శ్రీరాంపూర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:** కార్మిక వర్గ హక్కుల కోసం నిరంతరంపను చేసే భారత కమ్యూనిస్టు పార్టీ-సిపిఐ ఈ ప్రాంతంలో కార్మిక వర్గం కార్మికే ఇతరులు వారికి నివాస గృహాల ఏర్పాటు ఇది సౌకర్యం కరెంటు సౌకర్యం




మరుగుదొడ్ల నిర్మాణం రోడ్ల నిర్మాణం అనేక విధాలుగా సింగరేణి యాజమాన్యంతో ప్రభుత్వంతో కొట్లాడి శ్రీరాంపూర్ నస్పూర్ ఏర్పాటులో అమరజీవి కామ్రేడ్ పి నరసయ్య కృషి మరువలేనిధి. ఎంపీపీగా ఎంపిటిసిలుగా ఉప సర్పంచ్ గా వార్డు సభ్యులుగా కౌన్సిలర్లుగా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ఏకైక దేయంగా కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంతంలో పనిచేసింది భవిష్యత్తులో అదే ఒరవడితో పనిచేస్తామని భవిష్యత్తులో జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు సహకరించాలని కోరడమైనది.

## వర్షానికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పు

మామడ, జూన్ 09, సూర్య మేజర్ **న్యూస్:** వర్షానికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మామడ మండలం పరిమండల్లో ఓ ఇంటి పైకప్పు ఎగిరిపోయింది. భయంతో ఇంటి బయటకు పరుగులు తీశామని బాధిత కుటుంబీకులు వాపోయారు. దీంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగిందని, అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని కోరారు.

## నానో యూరియాతో కలిగే ప్రయోజనాలపై
# రైతులకు అవగాహన

**మందమర్రి, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:**

నానో యూరియా ప్రాముఖ్యత, దానిని వినియోగిస్తే కలిగే ప్రయోజనాలను రైతులకు వివరిస్తూ వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మందమర్రి మండలంలోని గుడిపల్లి గ్రామంలో సోమవారం రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ నానో యూరియా అనేది అధిక పీడన సజాతీయీకరణ, సోనికేషన్



వంటి నానో టెక్నాలజీ ద్వారా తయారు చేయబడిన ఒక ద్రవ ఎరువు అని, ఇది సాంప్రదాయ యూరియా కంటే ఎక్కువ నత్రజని కణాలను కలిగి ఉంటుందని తద్వారా పంటల పోషణను, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. నానో యూరియా సాధారణ యూరియా బస్తాతో పోల్చినట్లయితే తక్కువ పరిమాణం కలిగి అంతే స్థాయి పోషకాలను అందిస్తుందన్నారు. తక్కువ ధరలో ఎక్కువ పోషకాల లభ్యతతో పాటు పొలానికి అందించడానికి సులువుగాఉంటుందని, నానో యూరియా ద్రవ రూపంలో ఉండి పైపాటుగా పంటపై పిచికారి చేయటం ద్వారా తక్కువ ఖర్చుతో పాటు సమయం కూడ ఆదా అవుతుందన్నారు. అంతే కాకుండా పర్యావరణ హితంగా ఉండి భూగర్భ జల కాలుష్యం తగ్గుతుందన్నారు. రాబోవు రోజుల్లో యూరియా కొరతను అధిగమించడానికి నానో యూరియా ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని తెలిపారు. నానో యూరియా నిదానంగా మొక్కకు అందుతూ శాఖీయ ఎదుగుదలకు తోడ్పడు తుందని, తద్వారా అధిక వినియోగానికి, దిగుబడులకు తోడ్పాటు అందిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతు లందరూ నానో యూరియా వినియోగానికై మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సైండ్ల కనకరాజు, రైతులు పాల్గొన్నారు.

## సిద్దులకుంట పాఠశాలలో కొనసాగుతున్న
# బడిబాట కార్యక్రమం

**నిర్మల్, జూన్ 09,సూర్య మేజర్ న్యూస్:**

బడిబాట కార్యక్రమంలో భాగంగా సోన్ మండలం సిద్దులకుంట ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం లోకల్ వెల్మల్‌లో



గ్రామంలోని ఎనిమిదవ తరగతి విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, మధుకర్, ఉపాధ్యాయులు కడారి దశరథ్, టి.నరేందర్, ముర్తుజాఖాన్, కర్మచారి మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంత్ కబీర్ జాతీయ పురస్కారానికి
# సాయిలు మైషేకర్ ఎంపిక



**భైంసా టౌన్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:**

మహారాష్ట్రలోని నాగపూర్ లో క్రాంతికారి సంత్ కబీర్ గ్రంథాలయ సమితి ఆధ్వర్యంలో సంత్ కబీర్ దాస్ జయంతి సందర్భంగా జూన్ 11న సంత్ కబీర్ మెగా పెస్టివల్ 2025 జరగనున్నది.ఇందులో భాగంగా సాహిత్య సామాజిక రంగంలో దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న 20 మందిని సంత్ కబీర్ జాతీయ పురస్కారాలు 2025 లకు ఎంపీక చేయగా, భైంసాకు చెందిన ఎస్సీ ఫర్ ఎస్సీ రైట్స్ అధ్యక్షులు,సామాజిక కార్యకర్త యం.సాయిలు మైషేకర్ ఎంపికైనట్లు నిర్వాహకులు, సంత్ కబీర్ గ్రంథాలయ అధ్యక్షుడు ప్రదీప్ పుల్జలే తెలిపారు. ఈనెల 11న నాగపూర్ లోని కామటిలో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు. ఎంపికైన వారికి నేపాల్ దేశ ఆరోగ్య శాఖ మంత్రి శత్రుఘ్న ప్రసాద్ సింగ్ సావిత్రిబాయి పూలే వంశీయులు దిలీప్ గణపతి నేవసే పాటిల్ సాతారా అవార్డులు అందజేస్తున్నారు.ఈ అవార్డు ఎంపికైన యం. సాయిలు మైషేకర్ ను బహుభాషా కవి ప్రముఖ సాహితీవేత్త మధు బావల్కర్,యస్.యస్.డి.,బీ.యస్.ఐ బౌద్ధాచార్యులు ప్రసంజీత్ హేమ్లె, అంబేద్కర్ సంఘాల నాయకులు శంకర్ చంద్రే, ప్రసన్నజిత్ అగ్రే,రాజేష్ చంద్రే, సుదర్శన్ వాగ్మారే, జి. పి. మీసాలే, గంగాధర్ దాగెకర్, వివిధ సంఘాల సభ్యులు, తదితరులు అభినందనలు తెలిపారు.

## పాఠశాల భవనం కూలి గాయపడిన
# బాలుడిని ఆదుకోవాలి-జనసేన పార్టీ

### - నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు

**కుబీర్, జూన్ 09,సూర్య మేజర్ న్యూస్:**

కుబీర్ మండల అంతర్ని గ్రామ ప్రభుత్వ పాఠశాల కూలి పడి విద్యార్థికి తీవ్ర గాయాలపాలై కాలు విరిగి భైంసా ప్రభుత్వ హాస్పిటల్‌లో



జాయిన్ చేశారు.నాలుగు రోజులుగా విద్యార్థి పరిస్థితిపై ఎలాంటి న్యాయం చేయని జిల్లా విద్య అధికారి పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థి భవిష్యత్తులో నడవలేని పరిస్థితిగా మారింది కాబట్టి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రెషియ ఇవ్వాలని, మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్చి వైద్యం అందించాలని కోరారు.లేని యెడల ప్రభుత్వం మెడలు వంచే విదంగా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కుటుంబ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గైని మురళి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కొరకు భూభారతి గ్రామసభలు

**లోకేశ్వరం, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని కాండ్లీ గ్రామంలో ఎమ్మార్వో సర్ఫరాజ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఈనెల 3వ తారీకు నుండి 20 వ



తారీకు వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రైతుల యొక్క భూములకు సంబంధించిన హద్దులు,పట్టా పాస్ బుక్ పైన భూ యజమానుల కుటుంబం కు సంబంధించిన ఇంటి పేర్లు ఏవైనా మార్పులు ఉంటే వాటిని సరి చేసుకోవచ్చునని,సాదా బైనమా భూములలో అయినా ఎటువంటి మార్పులు ఉన్న సరి చేసుకోవచ్చు అని తెలిపారు.గ్రామ సభల్లో హాజరుకాని రైతులు మండల కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లలిత, నాయకులు రమేష్,గంగయ్య గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## నేషనల్ ఓపెన్ కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ
## కనబరిచిన విద్యార్థులను అభినందించిన - సీఐ

**రామకృష్ణాపూర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాదులోని యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈనెల 1వ తేదీ ఆదివారం జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే పోటీలలో రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో వేసవి శిక్షణ పొందిన తక్కువ సమయంలో విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు, వీరిని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శశిధర్ రెడ్డి వేసవికాలంలో నేర్చుకొని ఇంత ప్రతిభను సాధించే లాగా శిక్షణను






ఇచ్చినటువంటి మాస్టర్ జుల శ్రీనివాస్‌ని అభినందిస్తూ వేసవి కాలం సమయాన్ని వృధా చేయకుండా టీవీ మొబైల్స్ వాటికి పరిమితం కాకుండా ఆరోగ్యానికి మానసిక, ఉల్లాసహానికి ఉపయోగపడే విధంగా సమయాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు పిల్లలను వారినీ ప్రోత్సహించినందుకు వారి తల్లిదండ్రులను అభినందించారు.

## ఆర్-కే 1ఎ పాలవాగు పాత బ్రిడ్జి పై కూలిన గోడ నిర్మించాలి

**రామకృష్ణాపూర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్:**

ఆర్కే - 1 ఎ పాలవాగు పాత బ్రిడ్జి పై కూలిన గోడను వెంటనే నిర్మించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు నందిపాటి రాజు అన్నారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పాలవాగు



వంతెనను సందర్శించారు. అనంతరం డి.ఎస్.పి జిల్లా నాయకుడు నందిపాటి రాజు మాట్లాడుతూ.. రామకృష్ణాపూర్ ఆర్కే -1 ఎ పాలవాగుపై కూలిన గోడను సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు స్పందించి కూలిన గోడను నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. వేలాది మంది కార్మికులు, విద్యార్థులు, యువకులు, ప్రజలు ప్రయాణించే మార్గం కాబట్టి వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు అదుపు తప్పి పాల వాగులో పడే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు వెంటనే స్పందించి కూలిన గోడ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకుడు మాదాసు రాజు ఉన్నారు.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్‌కు
### శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్కే పి నాయకులు

**రామకృష్ణాపూర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్



చైర్మన్ సాగర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పనాస రాజు, సీనియర్ నాయకులు గోపు రాజం, కట్ల రమేష్, బొద్దుల ప్రేమ్ సాగర్ అనంతరం మంత్రి మాట్లాడుతూ పలు సమస్యలపై ,అభివృద్ధి పనులు పథకాలపై నాయకులతో చర్చించడం జరిగింది.

## బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటాం

**జైపూర్ జూన్ 9 సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని జైపూర్ మండలం బెజ్జాల గ్రామ గౌడ కులస్తుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు.సోమవారం స్థానిక మండలంలోని జెజ్జాల గ్రామ శివారులోని సర్వే నెంబర్ 352 ప్రభుత్వ భూమిని రెవెన్యూ, ఎక్సైడ్ బృందాలు సంయుక్తంగా



పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమిని కబ్జాకు యత్నించిన బాధ్యులైన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని జైపూర్ తాసిల్దార్ వనజా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమం

**భైంసా రూరల్,జూన్ 09,సూర్య మేజర్ న్యూస్:**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమం అని చుచుంద్ ఎంపీపీఎస్ జెడ్పీ ఎస్ఎస్ పాఠశాల హెచ్ఎంలు వెంకటేష్,సురేష్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్థులకు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్య,ఉచిత సౌకర్యాలు,మౌళిక వసతుల గురించి వివరించారు.తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్తన్న,గంగాధర్,గణపతి,గజ్జారాం, రజిత రాణి,గౌతం,పండరి,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి - ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జన్నారం, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్ :
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి సత్తా చాటాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో గల జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగిన సంస్థ గత సన్నాహక సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సి హెచ్.రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి బొజ్జు పటేల్ మాట్లాడుతూ పార్టీలో గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని, కొత్త, పాత అనే తేడా లేకుండా పనిచేసిన వారికే పదవులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కొందరు పార్టీలో కోవర్ట్ లా పని చేస్తున్నారని, అలాంటి వారు స్వచ్ఛందంగా వెళ్ళిపోవాలని ఇప్పటికే వారి జాబితా నా దృష్టికి వచ్చిందని, ఇప్పటికైనా ఆ వ్యవహారానికి స్వస్తి పలికి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. పదవులు



ఆశించేవారు గ్రామాల్లో కలసికట్టుగా ఉంటూ కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అలా జరగకపోతే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలవడం సాధ్యం కాదన్నారు. జడ్పిటిసి, ఎంపీపీ లుగా పోటీపడే వ్యక్తులు మండలంలో పర్యటించాలని, ఎంపీటీసీ, సర్పంచ్ లకు పోటీపడేవారు తమ తమ నియోజకవర్గాల్లో పట్టు సాధించుకోవాలన్నారు. తాను ఎవరికి అనుకూలంగా ఉండబోనని, అందరి మనిషినని, అందరికీ తగ్గట్టుగానే పని చేస్తానని ఎవరు అనుమాన పడవలసిన అవసరం లేదన్నారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకులు రాంభూపాల్ మాట్లాడుతూ పార్టీ పదవులు ఆశించే వారు దరఖాస్తు చేసుకోవాలని, వారి జాబితాను అధిష్టానానికి పంపించడం జరుగుతుందని, ఏ పదవి ఎవరికి ఇస్తే బాగుంటుందనేది పరిశీలించి అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులకు రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతయ్యే విధంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, జిల్లా మండల నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మిక్కిలినేని రాజశేఖర్, మచ్చ శంకరయ్య, దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, సోహిల్ షా ఖాన్, ముత్యం సతీష్, షాకీర్ హుస్సేన్, అజ్మత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన ఎక్సైజ్ ఎస్సై కి సన్మానం

**కడెం,జూన్ 9, సూర్య మేజర్ న్యూస్:**
కడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఎక్సైజ్ ఎస్సై చొప్పదండి లక్ష్మణ్ పదవి విరమణ సందర్భంగా సోమవారం కడెం ప్రెస్ క్లబ్ లో మండల ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన



ఎస్సైని శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ తన శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తానన్నారు. గడిచిన ఉద్యోగ జీవితంలో ఎలాంటి మంచి పేరు సంపాదించుకున్నానో ప్రజాసేవ జీవితంలో తన జీవితం అంకితం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ నాయక్, రమేష్, రామ్ రెడ్డి, జోసఫ్ గంగారం,సోలమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన ప్రజల
## సంక్షేమం కోసం పనిచేస్తుంది.
### - సీయంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి


**ఆదిలాబాద్ సూర్య 9 జూన్ న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన సోమవారం లబ్దిదారులకు అందించారు. మొత్తం 1 లక్ష 37 వేల 5 వందల విలువ గల 3 చెక్కులను నేరుగా లబ్దిదారులకు ఇళ్లకు వెళ్లి అందింజేశారు.ఆదిలాబాద్ పట్టణంలోని భూక్తపూర్ కాలనీకి చెందిన సునీత జాడె కి 60 వేల చెక్కు,సుందరయ్య నగర్ కి చెందిన కేశవ్ కి 17,500 చెక్కు,మావల మండల కేంద్రలోని ఉడుగు ప్రమోద్ కుమార్ కి 60 వేల చెక్కును వారి నివాసాలకు వెళ్లి అందించారు. సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు.ఇందులో కాంగ్రెస్ నాయకులు బండారి సతీష్,లోక ప్రవీణ్ రెడ్డి, దాసరి ఆశన్న,ఎల్మ రాంరెడ్డి,సాయబ్ రావు, దొగ్గలి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల12 నుండి ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం- అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

**ఆదిలాబాద్ ప్రతినిధి ,జూన్9 మేజర్ న్యూస్:**
ప్రపంచ బాల కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 12 నుంచి వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు.బాల కౌమార కార్మికుల రక్షణ పునరావాసం పై జిల్లా మహిళలు, పిల్లలు, వికలాంగులు & సీనియర్ సిటిజన్స్ విభాగం , జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలకార్మికులు వ్యతిరేక దినోత్సవం ఈ నెల 12 వ తేదీన నిర్వహించుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 12న జరుపుకుంటారని, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ.) ఈ దినోత్సవాన్ని బాల కార్మికుల సమస్యపై అవగాహన కల్పిస్తూ, దాని నిర్మూలనకు కృషి చేయడానికి ప్రారంభించిందన్నారు. ఈ దినోత్సవం బాల కార్మికులను నిర్మూలించడానికి, పిల్లలను దోపిడీ నుండి రక్షించడానికి సమిష్టి చర్య యొక్క ఆవశ్యకతను నొక్కిచెప్పడానికి బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని అన్నరు.బాల కార్మికుల సమస్యపై అవగాహన కల్పించడం, బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయడం, పిల్లలను దోపిడీ నుండి రక్షించడం, బాలల హక్కులను కాపాడటం జిల్లాలో బాల కార్మికులను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.బాల కార్మికుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడానికి సహాయపడుతుందని,
బాలల హక్కులను కాపాడటానికి,వారి భవిష్యత్తును నిర్మించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఈ వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి డబ్ల్యూ ఓ మిల్కా,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగ బలోపేతానికి
## ప్రభుత్వం కృషి చేస్తుంది
### - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయితీ రాజ్ కార్యదర్శి లోకేష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణి, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బడి వయసు ఉన్న ప్రతి ఒక్కరు పాఠశాలలలో ఉండే విధంగా కృషి చేయడం జరుగుతుందని, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరుగుతుందని, అంగన్వాడీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు చేరే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు శిక్షణ అందించడం జరిగిందని, పాఠశాలలలో పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించడంతో పాటు బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాలలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేలా చర్యలు



తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద వంటశాలల నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలను సందర్శించి పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలపై పర్యవేక్షించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్లు, వివిధ సంఘాల నాయకుల సమన్వయంతో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 వేలమంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 30.24 లక్షల పాఠశాల విద్యార్థులకు యూనీఫార్మ్ తయారు చేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ఇప్పటి వరకు 12 లక్షల 83 వేల దుస్తులు తయారు చేయడం జరిగిందని, పాఠశాలల ప్రారంభానికి ఒక జత దుస్తులు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని తెలిపారు. 110 కోట్ల రూపాయల వ్యయంతో 22 ఇందిరా మహిళా భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు 6 నుండి 10 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించాలని, రహదారులకు సమీపంలో ఉండేలా చూడాలని, మాసాంతం లోపు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి వివాదాలు లేని భూములలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్టోబర్ 2వ తేదీలోగా ప్రారంభించేలాగా చర్యలు తీసుకోవాలని, వచ్చే 10 రోజులలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి దివ్యాంగులకు యు. డి. ఐ. డి. ద్వారా ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందని, 21 దివ్యాంగ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ సంఘాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సమావేశాలు నిర్వహించి మారుమూల అటవీ




గ్రామాల మహిళలను ప్రోత్సహించాలని,నవంబర్ 19వ తేదీలోగా నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెర్ప్ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను తరచుగా సందర్శించి పిల్లల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించాలని, పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడి పాఠశాలల ప్రారంభం రోజున ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందని, విద్యార్థులు తల్లిదండ్రులతో హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను అంగన్వాడీలలో కల్పించడం జరుగుతుందని, అద్దె భవనాలలో కొనసాగుతున్న 1000 అంగన్వాడీ కేంద్రాలను సొంత భవనాలలోకి మార్చేందుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని, బడి బయట, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పురోగతిలో ఉందని, త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.